




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 54 | శుక్రవారం 21 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 54 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 FRIDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00


# ఏపీలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ

## కమిషన్ రిపోర్ట్ కు అసెంబ్లీ ఆమోదం..!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు.మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి, చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు.జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని సమర్థించిందని, ఇటీవల జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ఎస్సీలను గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3గా వర్గీకరించామని, జనాభా, వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు.ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయ్యోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని ..గుర్తు చేశారు. రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.చివరగా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బుడగ జంగం కమ్యూనిటీని చేర్చాలని కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది, దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు...



అమరావతి: ఛత్తీస్‌గఢ్ బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. బీజాపూర్, కాంకెర్ జిల్లాలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో 22 మంది నక్సల్స్ హతమయ్యారు. మావోల దాడిలో ఓ జవాను మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు అడవుల్లో గురువారం ఉదయం నుంచే కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోలు ఎదురుపడి కాల్పులు జరిపారు. దాంతో వారిపై భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలి నుంచి 18 మంది మావోయిస్టుల మృతదేహాలతో పాటు తుపాకులు, భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పారు. అయితే, ఈ ఎదురుకాల్పుల్లో ఓ జవాను ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూ మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇక్కడ బీఎస్ఎఫ్, డీఆర్‌జీ బలగాలు సంయుక్తంగా జరిపిన కూంబింగ్ ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులను మట్టుబెట్టాయి. ప్రస్తుతం రెండు జిల్లాల్లోనూ యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతుండడంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం.

# నా హృదయం కృతజ్ఞతాభావంతో నిండిపోయింది: చిరంజీవి

## యూకే పార్లమెంటులో చిరంజీవికి అపురూప సన్మానం

## లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు అందించిన బ్రిడ్జ్ ఇండియా గ్రూప్

## సోషల్ మీడియాలో చిరంజీవి పోస్టు



అమరావతి: యూకే పార్లమెంట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఘన సన్మానం లభించింది. ఎంతోమంది పార్లమెంటు సభ్యులు, మంత్రులు,



సహాయ మంత్రులు, దౌత్యవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్ ఇండియా బృందం ఆయనకు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందజేసింది. దీనిపై చిరంజీవి సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "ఇంతమంది ప్రముఖుల సమక్షంలో ఈ గౌరవం పొందడం పట్ల నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. వారి నా గురించి చెప్పిన విషయాలు ఎంతో సంతోషాన్ని కలిగించాయి. బ్రిడ్జ్ ఇండియా బృందం అందించిన జీవితకాల సాఫల్య పురస్కారం నన్ను ఎంతగానో ఆనందపరిచింది. నా అభిమానులు, రక్తదానంతో నా రక్త సోదరులు, రక్త సోదరీమణులుగా మారిన ప్రతి ఒక్కరికీ, సినీ కుటుంబం, శ్రేయోభిలాషులు, స్నేహితులు, నా కుటుంబ సభ్యులు, నా ప్రయాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ, నేను చేపట్టిన మానవతావాద కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ గౌరవం నా పనిని మరింత ఉత్సాహంతో కొనసాగించడానికి నన్ను ప్రేరేపిస్తుంది. మీ అందరి అందమైన అభినందన సందేశాలకు ధన్యవాదాలు" అంటూ చిరంజీవి స్పందించారు. అంతేకాదు, తనకు యూకే పార్లమెంటులో జరిగిన సన్మానం తాలూకు ఫొటోలను కూడా చిరంజీవి పంచుకున్నారు.

# ఆ స్టూడియో భూములు ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి ..ఏపీ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి



అమరావతి: సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం విశాఖపట్నంలో స్టూడియోల నిర్మాణానికి గతంలో ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆ క్రమంలో ప్రముఖ నిర్మాత రామానాయుడు స్టూడియో నిర్మాణానికి 35 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆ భూమిని స్టూడియో కోసం వినియోగించకుండా కొంత భూమిని లేఅవుట్లు వేసి విక్రయించే ప్రయత్నాలు జరిగాయి.ఆ నేపథ్యంలో విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు న్యాయపోరాటం ద్వారా లేఅవుట్ విక్రయాలను నిలుపుదల చేయించారు. తాజాగా ఆయన ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించారు. రామానాయుడు స్టూడియోకు గతంలో ఇచ్చిన భూములను వెనక్కి తీసుకోవాలని ఆయన అసెంబ్లీలో డిమాండ్ చేశారు.ఈ స్టూడియో నిర్మాణం కోసం గతంలో ప్రభుత్వం 35 ఎకరాలను కేటాయించగా, అందులోని 15.17 ఎకరాల్లో లేఅవుట్లు వేసి విక్రయించాలని గత ప్రభుత్వ హయాంలో ప్రయత్నించారని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి తీసుకున్న భూమిని స్టూడియో కోసం వినియోగించలేనందున ఆ భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు కారణం ఇద్దరు వ్యక్తులు



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఇవాళ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు ఇద్దరు వ్యక్తులు కారణమని... వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. మంద కృష్ణ మాదిగ ప్రారంభించిన ఉద్యమాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారని వివరించారు. గతంలో ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని, గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయని వెల్లడించారు. తాను కూడా ఈ విషయంలో ఎంతో ఆసక్తి చూపించానని, ఉన్నతంగా ఆలోచించే దళిత మేధావులను కలిశానని తెలిపారు. తమ పేర్లకు చివర కులాల పేర్లను పెట్టుకోవడం అగ్ర వర్ణాల్లోనే చూస్తుంటామని, కానీ మంద కృష్ణ తన పేరు చివరన కులం పేరును పెట్టుకోవడం సాహసోపేతం అని అభివర్ణించారు. ఇక, ఏపీలో మాల కులస్తులు ఎక్కువగా ఉంటారని, తెలంగాణలో మాదిగలు ఎక్కువగా ఉంటారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లోనూ ఆయా కులాల జనాభాలో తేడాలు ఉన్నాయని తెలిపారు. ఇలా ఒక్కో చోట ఒక్కో కులం ఆధిక్యంలో ఉందని, ఈ నేపథ్యంలో వర్గీకరణ చేయడం అనేది ఎంతో సమతుల్యంతో చేయాల్సిన పని అని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ బిల్లును జనసేన తరఫున మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

# ధుర్యోధన ఏకపాత్రాభినయం చేసి అందరితో చప్పట్లు కొట్టించిన రఘురామకృష్ణరాజు



అమరావతి: విజయవాడ ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేల సాంస్కృతిక కార్యక్రమాల్లో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ధుర్యోధన ఏకపాత్రాభినయం చేసి అందరిని అలరించారు. ఆచార్య దేవా... ఏమంటివి, ఏమంటివి అంటూ సుదీర్ఘమైన డైలాగులను తనదైన శైలిలో పలికి రంజింపజేశారు. స్టేజిపై రఘురామ ప్రదర్శనను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి నారా లోకేశ్, ఇతర ఎమ్మెల్యేలు ఎంతగానో ఆస్వాదించారు. ప్రదర్శన అయిపోయాక లేచి నిలబడి మరీ చప్పట్లు కొట్టి ఆయనను అభినందించారు.

# ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ విజయకుమార్ రెడ్డికి ఏసీబీ నోటీసులు

అమరావతి: ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డికి ఏసీబీ నోటీసులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఆయన జగన్ మీడియా, వైసీపీ అనుకూల మీడియా సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలు ఉన్నాయి.ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో విచారణ నిమిత్తం ఏసీబీ నోటీసులు జారీ చేసింది.వచ్చే వారం గుంటూరులోని ఏసీబీ కార్యాలయానికి విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. నోటీసులను ఈ-మెయిల్ ద్వారా పంపడంతో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి కూడా ఏసీబీ అధికారులు పంపించారు. ప్రస్తుతం ఆయన కోల్‌కతాలో పని చేస్తున్నారు.

# కులవృత్తిదారుల ఆర్థికాభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలను సద్వినియోగపరచుకోండి..



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 20: కులవృత్తిదారులు ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. కలెక్టరేట్ గ్రీవిన్స్ హాలులో బిసి కుల వృత్తుదారుల తో గురువారం ఆధరణ పధకం ఫేస్ -3 రాయితీ రుణాల మంజూరు పై అవగాహన సదస్సును బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధితో ఆర్థిక స్వలాభం కోసం రూ. లక్ష వరకు రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని వివరించారు. ఈ రుణాలను అర్హులైన వారు రుణం మొత్తంలో 10 శాతం ముందుగా డిడి చెల్లించాల్సి ఉంటుందన్నారు. 10 శాతం డిడి చెల్లించిన వారికి మిగిలిన 90 శాతం ప్రభుత్వము ఆర్థిక సహాయాన్ని జత చేసి ఆయా కులవృత్తుదారులకు రుణ సదుపాయాన్ని కల్పిస్తారన్నారు. ప్రభుత్వం సూచించిన పనిముట్లు కాకుండా కులవృత్తులకు అవసరమైన వాటిని అందించేందుకు ఆర్థిక వెసులు బాటును అందజేస్తున్నామని ఈడీ తెలిపారు. ఆయా కులాల నాయకులు తెలిపిన అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో ఆయా కులాల నాయకులైన వెంకటేశ్వర్ల, చేజర్ల సతీష్, శ్రీనివాసరాజు, మారం రవికుమార్, జొన్నాదుల వెంకటేశ్వర్లు ,పిన్నిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు వారి అభిప్రాయాలను తెలియపరిచారు. అగ్నికుల క్షత్రియుల కార్పొరేషన్ డైరెక్టర్లు ముమ్మిడి రామకృష్ణ, వి. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ బీసీల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో రూ.47 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. బీసీ సంక్షేమం సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బాపట్ల రవి కుమార్ మాట్లాడుతూ ఇస్తున్న రుణాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు.

# పల్లె పండుగ పనులన్ని శత శాతం పూర్తికావాలి



పార్వతీపురం: జిల్లాలో పల్లె పండుగ కింద చేపట్టిన పనులన్ని రానున్న ఐదు రోజుల్లోగా శత శాతం పూర్తికావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పల్లె పండుగ పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ముఖ్యంగా ఫార్మ్ పండ్స్, ప్రహరీ గోడలు, మినీ గోకులాలు, రహదారులపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. కావున ఈ నెల 25 నాటికి ఎన్ని పనులు చేయగలిగితే అన్నీ పూర్తిచేయాలని తెలిపారు. పనులు వేగవంతం చేసే ప్రక్రియలో ఎటువంటి తప్పులు చేయరాదని,నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తేల్చిచెప్పారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, ఐటీడిఎ, పిఐయు ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక సం.రం ముగిసేందుకు ఇంకా పది రోజులు గడువు ఉన్నప్పటికీ బిల్లులు సమర్పించేందుకు ఐదు రోజులు మాత్రమే గడువు ఉందని, కావున ఈలోగా పనులన్ని పూర్తి కావాలని అన్నారు. పూర్తిచేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు. ఇంజినీరింగ్ అధికారుల అభీష్టం మేరకు లక్ష్యాలను నిర్దేశించామని, అయినప్పటికీ ఇప్పటివరకు 40 శాతం పనులు పూర్తిచేసారని తెలిపారు. మిగిలిన 60 శాతం పనులు పురోగతిలో ఉన్నందున ప్రతి రోజు ప్రగతిని కనబరచాలని, నిర్లక్ష్యం వహించిన ఇంజినీర్లకు షోకాజ్ నోటీసులు జారీచేస్తామని హెచ్చరించారు. ఫార్మ్ పండ్స్, ప్రహరీ గోడలు, మినీ గోకులాలు, రహదారులు జిల్లాలో ఆవశ్యకమని, కావున వీలైనంత త్వరగా వాటిని పూర్తిచేసి ఈ నెల 25వ తేదీ నాటికి అప్పటివరకు జరిగిన పనులకు బడ్జెట్ బుక్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఫార్మ్ పండ్స్ పై ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి బి.చంద్రశేఖర్, సీతంపేట గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి పి.రమాదేవి, పంచా యతీ రాజ్ సాంకేతిక సలహాదారుడు ఎమ్.వి. ఆర్.కృష్ణాజీ, డిఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

# రైల్వే రేక్ మూమెంట్‌తో బాపట్ల జిల్లా మరో ముందడుగు

- కొత్త రైల్వే రేక్ రాకతో మరింత తగ్గనున్న రవాణా ఖర్చులు
- కొత్త రైల్వే రేక్ రైతులకు ఎంతగానో దోహద పడుతుంది



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 20: జిల్లాకు రైల్వే రేక్ మూమెంట్ రావడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగ పడు తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక బాపట్ల రైల్వే స్టేషన్ లో రైల్వే రేక్ లోడింగ్, అన్ లోడింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కొత్త రైల్వే రేకె రావడంతో జిల్లా రూపురేఖలు మార తాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటికి విద్యాసంస్థలు, టూరిజం ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు రోడ్డు మార్గం, రైల్వే మార్గాలు అనుసంధానంగా ఉన్నాయని ఆయన అన్నారు. గతంలో చీరాల నుండి సరుకుల రవాణా కొరకు రైల్వే రేకె వచ్చేదని ఇక నుండి బాపట్ల జిల్లాలోనే గూడ్స్ రైలు ద్వారా ధాన్యం, ఇతర సరుకులు ఎగుమతులు, దిగుమతులు అవుతాయని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు కొత్త రైల్వే రెక్ రావడం వల్ల రవాణా ఖర్చులు ప్రజలకు తగ్గుతాయని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని ఇక్కడ ప్రజలందరూ కూడా 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారని, ప్రజలకు ఇది ఎంతో మేలు కలుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వ్యవసాయ ఆధారిత పంటలు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడ నుండి ఎగుమతులు దిగుమతులు చేసుకోవడానికి రైల్వే రేక్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. గూడ్స్ రేక్ ల ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిత్యాసర వస్తువులు, ఎరువులు ఎగుమ తులు, దిగుమతులు చేసుకోవచ్చని చెప్పారు. గూడ్స్ రైళ్లు ఆగటం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. బాపట్ల జిల్లాకు పర్యాటకులు ఎక్కువ శాతం వచ్చే విధంగా వందే భారత్ ట్రైన్లు నిలుపుదల చేయాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రైల్వే స్టేషన్ కు వచ్చిన ట్రైన్ ను జెండా ఊపి జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ మీనా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,




గొల్లపల్లి శ్రీనివాస రావు, శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన ప్రణాళికలు రూపొందించాలి




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 20: జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో తయారు చేయవలసి న ప్రగతి నివేదికలపై జిల్లా కలెక్టర్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయ అనుబంధ రంగాలలో మరియు పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లాలో పర్యాటక రంగానికి అనుకూ లమైన వాతావరణంఉందని సుదీర్ఘమైన 103 కిలోమీటర్ల సముద్ర తీరంఉందని దానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో మత్స్య సంపదకు ఆక్వా సంపదకు అన్ని వనరులు ఉన్నాయని పరిశ్రమలు స్థాపించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వరదలు రాకుండా కరకట్ట అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కృష్ణ కృష్ణ పశ్చిమ డెల్టా కాలువల మరమ్మత్తులు చేపట్టడానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా సురక్షిత త్రాగునీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్.ఇ అనంతరాజు, గృహ




నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వ రరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీశాఖ అధికారి భీమయ్య, జిల్లా మత్స్యశాఖఅధికారి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వడగాడ్పులకు ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి..

- ప్రతి మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
- పబ్లిక్ ప్రాంతాలలో నీడకోరకు పందిళ్ళు ఏర్పాటు చేసుకోవాలి

రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 20: పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులపై ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వడగాడ్పులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రణాళికపై అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. బస్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు,



షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల లోగా ఎవరు ఎండకు తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు వినియోగించాలన్నారు. ఒదులుగా ఉండే కాటన్ దుస్తులే ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడతో తుడవాలని, తదుపరి పండ్ల రసాలు, మజ్జిగ వంటి పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు గుడ్ న్యూస్,సరిగ్గా పరీక్షలకు ముందు



హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మొదలు కాబోతున్నాయి. ఈనెల 21(శుక్రవారం)వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 2 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయి. ఈ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2650 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు విద్యాశాఖ తెలిపింది. ఈ ఏడాది 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.వీరిలో బాలురు 2,58,895 మందికాగా.. బాలికలు 2,50,508 మంది ఉన్నారు.పరీక్షల నిర్వహణలో భాగంగా 2,650 మంది సీఎస్ లు, డీవోలను, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.

విద్యార్థులకు గుడ్ న్యూస్

గతంలో పరీక్షా కేంద్రానికి నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించేవారు కాదు. అయితే ఈ నిబంధనను ప్రభుత్వం కొంతమేర సడలించింది. విద్యార్థులకు కొంత వెసులుబాటు కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షరాసే విద్యార్థులకు గ్రేస్ పీరియడ్ ప్రకటించింది. దీని ద్వారా పరీక్ష టైం కంటే ఐదు నిమిషాలు ఆలస్యంగా వెళ్లినా విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. అయితే విద్యార్థులు కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆలస్యంగా వెళ్లి టెన్షన్‌తో పరీక్ష రాసే కన్నా, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుని ప్రశాంతంగా పరీక్ష రాయవచ్చని అధికారులు చెబుతున్నారు.

ఈ పరీక్షలు ఆఫ్‌లైన్ మోడ్‌లో

పదో తరగతిలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ఎత్తివేసింది. ఇకపై విద్యాశాఖ 100 మార్కులకు ఫైనల్ పరీక్షలను నిర్వహించనుంది. 2024-25 విద్యా1 సంవత్సరం నుండి ఈ కొత్త విధానం అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు పదో తరగతి విద్యార్థులకు 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

# మగాళ్లకు వారానికి రెండు మద్యం బాటిళ్లను ఫ్రీగా ఇవ్వాలి.. ఎమ్మెల్యే ప్రతిపాదన



న్యూఢిల్లీ : కర్ణాటక అసెంబ్లీలో బుధవారం ఓ సీనియర్ జేడీఎస్ ఎమ్మెల్యే వింత ప్రతిపాదనను తీసుకొచ్చారు. పురుషులకు వారానికి రెండు బాటిళ్ల ఉచిత మద్యం ఇవ్వాలని సీనియర్ జేడీఎస్ ఎమ్మెల్యే ఎంటీ కృష్ణప్ప అసెంబ్లీలో డిమాండ్ చేశారు. జేడీఎస్ ఎమ్మెల్యే ఎంటీ కృష్ణప్ప మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్సైజ్ ఆదాయ లక్ష్యాన్ని రూ.36,500 కోట్ల నుంచి రూ.40,000 కోట్లకు పెంచారని.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దీనిని వసూలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ దీని కోసం ప్రభుత్వం మళ్లీ పన్నులు పెంచాల్సి ఉంటుందని.. దీని కోసం తాను కొన్ని సూచనలు ఇవ్వాలనుకుంటున్నానని.. వాటికి అభ్యంతరం చెప్పకండి అంటూ జేడీఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు.మద్యం మీద వచ్చే ఆదాయంతో మహిళలకు నెలకు రూ.2000, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం ఇస్తున్నారని ఎంటీ కృష్ణప్ప వెల్లడించారు. కాబట్టి మద్యం తాగేవారికి ప్రతివారం రెండు మద్యం బాటిళ్లను ఉచితంగా ఇవ్వాలని జేడీఎస్ ఎమ్మెల్యే అసెంబ్లీ సాక్షిగా సూచించారు. వాళ్లను తాగనివ్వండి అంటూ వ్యాఖ్యానించారు. కనీసం ప్రభుత్వం పురుషుల కోసం కూడా ఏదైనా చేయాలి అంటూ పేర్కొన్నారు.ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. దీనిని వ్యతిరేకిస్తూ మంత్రి కేజే జార్జ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశ్నా. మీరు ఎన్నికల్లో గెలిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దీనిని అమలు చేయాలని అన్నారు. ప్రజలు తక్కువ మద్యం తాగేలా తాము ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ప్రకటనను స్పీకర సమర్థించారు. రెండు సీసాలు ఇవ్వకుండా ఇప్పటికే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని.. అదే రెండు మద్యం సీసాలు ఉచితంగా ఇస్తే ఏం జరుగుతుందో ఊహించుకోవచ్చన్నారు. మద్యాన్ని పూర్తిగా నిషేధించాలని కాంగ్రెస్ సీనియర్ నేత బీఆర్ పాటిల్ అన్నారు. కేంద్రమే దేశవ్యాప్తంగా మద్యాన్ని నిషేధించే ఆలోచన చేయాలని సూచించారు. జేడీఎస్ ఎమ్మెల్యే ప్రతిపాదనపై మహిళా శాసన సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.

# ప్రేమ పెళ్లి ఒప్పుకోలేదని పేరెంట్స్‌కి రిటర్న్ గిఫ్ట్.. కూతురి మైండ్ బెండింగ్ ట్విస్ట్



అమరావతి : అది గుంటూరులోని ధనవంతులు నివసించే ప్రాంతం. విద్యానగర్‌లో వారం రోజుల క్రితం ఒక వ్యాపారి ఇంట్లో భారీ చోరీ జరిగింది. దాదాపు కోటి రూపాయల విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. వ్యాపారి ఇంట్లో లేని సమయంలో దొంగలు ఇంటి కిటికీ గ్రిల్ తొలగించి ఆ తర్వాత మెయిన్ డోర్‌ను నకిలీ తాళంతో తీసి బంగారు ఆభరణాలను పట్టుకుపోయారు. కుమార్తె పెళ్లి కోసం చేయించిన బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుకుపోవడంతో చాలా ఆవేదన చెందారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. అయితే ఇప్పటి వరకూ ఎటువంటి క్లూ లభ్యం కాలేదు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు ఇంటి దొంగల పనై ఉండవచ్చని భావించారు. దీంతో పోలీస్ బుర్రకు పని పెట్టారు. ఇంట్లో వారి ఫోన్ కాల్స్ జాబితా తీసి దాన్ని జల్లెడ పట్టారు. పెళ్లి కుమార్తె ఫోన్ నెంబర్‌కు కాల్స్ వెళ్లడాన్ని గుర్తించారు. అయితే అన్ని కాల్స్ ఎందుకు చేసిందో మొదట పోలీసులకు అంతు చిక్కలేదు. ఆ తర్వాత దర్యాప్తు పేరుతో ఆమెను పిలిచి ప్రశ్నించారు. మొదట తనకేమీ తెలియదని చెప్పిన పెళ్లి కుమార్తె తర్వాత అసలు విషయాన్ని బయట పెట్టింది.ఆ వ్యాపారి కుమార్తె ఒక యువకుడిని ప్రేమించింది. అయితే ప్రేమ పెళ్లికి పెద్దలు ఒప్పుకోలేదు. దీంతో ఆమె మనస్థాపానికి గురైంది. అంతకముందే తన పెళ్లి కోసం చేయించిన బంగారు ఆభరణాలను మాయం చేయాలని ప్లాన్ వేసింది. ఇదే విషయాన్ని తన ప్రియుడికి చెప్పింది. తన తల్లిదండ్రులు ఊరు వెళ్లిన సమయంలో తన ప్రియుడికి అన్ని విషయాలు చెప్పి ఇంట్లోని బంగారు ఆభరణాలు చోరీ చేయించింది. అయితే ఆమె అప్పుడు తల్లిదండ్రులతో పాటే ఉండటంతో ఎవరికి అనుమానం రాకుండా మేనేజ్ చేయగలిగింది. కాని ఫోన్ కాల్స్‌పై అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయడంతో అసలు విషయం బయటపడింది. పెళ్లి కుమార్తె ఇచ్చిన సమాచారంతో ప్రియుడి ఇంటిలో ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే ప్రియుడి పరారీలో ఉండటంతో పోలీసులు ఇంకా ఈ కేసులో అరెస్టులు చేయలేదు.

# మన దేశంలో ఈ రైల్వే స్టేషన్ నుంచే గాంధీ, సుభాష్ చంద్రబోస్ ప్రయాణం.. చివరి స్టేషన్ ఇదే!




న్యూఢిల్లీ : మన భారత రైల్వేలో అన్ని ప్రత్యేకంగానే ఉంటాయి. దేశంలో అతిపెద్ద రవాణాలో మొదటి స్థానంలో ఉన్న రైల్వే.. ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉంది. ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్నారు. ప్రయాణికుల కోసం భారత రైల్వే ఎన్నో సదుపాయాలను కల్పిస్తోంది. అయితే రైల్వేలో ఎన్నో ఆసక్తికర విషయాలు ఉంటాయి. అవి అందరికి తెలియకపోవచ్చు. అయితే రైల్లో ప్రయాణం చేస్తున్న సమయంలో అనేక స్టేషన్లు వస్తుంటాయి. వీటిల్లో కొన్ని జంక్షన్లు ఉంటాయి. జంక్షన్ అంటే అక్కడి నుంచి రెండు లేదా మూడు అంతకంటే ఎక్కువ మార్గాల్లో రైళ్లు చీలిపోయి వేర్వేరు మార్గాల్లో ప్రయాణిస్తాయి. అలాగే కొన్ని పెద్ద స్టేషన్లు, కొన్ని చిన్న స్టేషన్లు ఉంటాయి. అలాగే చివరి రైల్వే స్టేషన్ కూడా ఉంటుంది. మన దేశంలో దాదాపు 7083కుపైగా రైల్వే స్టేషన్లు ఉన్నాయి. భారతదేశంలోని అతి పెద్ద, అతి చిన్న రైల్వే స్టేషన్ గురించి చదివే ఉంటారు. అలాగే దేశంలో చివరి స్టేషన్ ఏదో మీకు తెలుసా..? దీని గురించి తెలుసుకుందాం.

చివరి స్టేషన్ పేరు సింగాబాద్:ఇక దేశంలోని చివరి స్టేషన్ పేరు సింగాబాద్. ఇది పెద్ద స్టేషన్ కాదు.. కానీ ఇది చాలా పాతది. ఈ స్టేషన్ బ్రిటిష్ కాలం నాటిది. బ్రిటీష్ వారు వెళ్లిపోయినట్లే నేటికీ ఇక్కడ అంతా అలాగే ఉంది. ఇప్పటి వరకు ఇక్కడ ఏమీ మారలేదు. ఈ స్టేషన్ బంగ్లాదేశ్ సరిహద్దులో ఉంటుంది. భారతదేశంలోని చివరి రైల్వే స్టేషన్. ఇది గూడ్స్ రైళ్ల రవాణా కోసం ఉపయోగిస్తుంటారు.. ఈ స్టేషన్ పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా జిల్లాలోని హబీబ్‌పూర్ ప్రాంతంలో ఉంది. సింగాబాద్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న బంగ్లాదేశ్‌కు ప్రజలు కాలినడకన వెళ్తారని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. దీని తర్వాత భారతదేశంలో మరే రైల్వే స్టేషన్ లేదు. ఇది నిజానికి చాలా చిన్న రైల్వే స్టేషన్.ఈ స్టేషన్‌లో చాలా కాలంగా పనులు నిలిచిపోయాయి. స్వాతంత్ర్యం తరువాత, భారతదేశం , పాకిస్తాన్ మధ్య విభజన తర్వాత ఈ స్టేషన్ అలాగే ఉండిపోయింది. 1978లో ఈ మార్గంలో గూడ్స్ రైళ్లు నడవడం ప్రారంభించాయి. ఈ వాహనాలు భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు వెళ్లేవి. నవంబర్ 2011లో పాత ఒప్పందాన్ని సవరించి అందులో నేపాల్‌ను చేర్చారు. నేపాల్ వెళ్లే రైళ్లు కూడా ఇక్కడి నుంచి వెళ్లడం ప్రారంభించాయి. నేపాల్ బంగ్లాదేశ్ నుండి పెద్ద ఎత్తున ఆహారాన్ని ఎగుమతి చేస్తుంది. వీటిని రవాణా చేసే గూడ్స్ రైళ్ల సరుకు రోహన్‌పూర్-సింగాబాద్ ట్రాన్సిట్ పాయింట్ నుండి వస్తుంది.

ఇక్కడ ఏ ప్యాసింజర్ రైలు ఆగదు:బంగ్లాదేశ్‌లోని మొదటి స్టేషన్ రోహన్‌పూర్. ఈ స్టేషన్ కోల్‌కతా, ఢాకా మధ్య రైలు కనెక్టివిటీ కోసం ఉపయోగించారట. ఈ స్టేషన్ స్వాత్రానికి పూర్వం ఉన్నందున, ఈ మార్గాన్ని మహాత్మా గాంధీ, సుభాష్ చంద్ బోస్ కూడా ఢాకా వెళ్లడానికి చాలాసార్లు ఉపయోగించారని సమాచారం. ఒకప్పుడు డార్జిలింగ్ మెయిల్ లాంటి రైళ్లు కూడా ఇక్కడి గుండా వెళ్లేవని, కానీ ఇప్పుడు గూడ్స్ రైళ్లు మాత్రమే ఇక్కడికి వెళ్తాయి. ఈ స్టేషన్ చాలా పాతది. ఈ స్టేషన్‌లో ఉంచిన టెలిఫోన్ కూడా బాబా ఆదామ్ కాలం నాటిదే. అదేవిధంగా, సిగ్నల్స్ కోసం హ్యాండ్ గేర్లు కూడా ఉపయోగించబడతాయి. ఇక్కడ నామమాత్రపు ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. ఈ స్టేషన్‌లో ఏ ప్యాసింజర్ రైలు ఆగదు. అందుకే టికెట్ కౌంటర్ మూసి ఉంటుంది. కానీ ఇక్కడ రోహన్‌పూర్ మీదుగా బంగ్లాదేశ్ వెళ్లాల్సిన గూడ్స్ రైళ్లు మాత్రమే ఆగుతాయి.

బ్రిటీష్ కాలంలో నిర్మాణం

ఎన్నో రికార్డులు సొంతం చేసుకున్న మన భారతీయ రైల్వే.. లక్ష కిలోమీటర్లుగా విస్తరించి ఉంది. రైల్వే ద్వారా ప్రతిరోజు లక్షలాది మంది ప్రయాణిస్తున్నారు. మన దేశంలోని చివరి రైల్వేస్టేషన్ సింగాబాద్ స్టేషన్. పశ్చిమ బెంగాల్ సరిహద్దులోని మాల్దా జిల్లా హబీబ్ పూర్ ప్రాంతంలో ఇది ఉంది. దీన్ని ఇండియా చివరి స్టేషన్ గా భావిస్తారు. అక్కడి నుంచి బంగ్లాదేశ్ సరిహద్దు ప్రారంభమవుతుంది. దీన్ని బ్రిటీష్ కాలంలో

# ఇండియాను బలోపేతం చేయడంలో భాగమవుతున్న పతంజలి!




న్యూఢిల్లీ : పతంజలి ఆయుర్వేదం భారతీయ వెల్‌నెస్ పరిశ్రమలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చింది. ఆయుర్వేదాన్ని ఆధునిక శాస్త్రంతో జతచేయడంతో ప్రపంచవ్యాప్త గుర్తింపును పొందింది. యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో, పతంజలి ఆరోగ్యం, ప్రకృతివైద్య రంగంలో కొత్త కోణాలను స్థాపించడమే కాకుండా, స్వావలంబన భారతదేశాన్ని సృష్టించడంలో కూడా ఒక ముఖ్యమైన సహకారాన్ని అందించింది. పతంజలి ఆయుర్వేద భవిష్యత్తు ప్రణాళికలు స్వావలంబన, సమగ్ర ఆరోగ్యం, ఆవిష్కరణ మరియు భారతదేశాన్ని బలమైన, ఆరోగ్యకరమైన దేశంగా మార్చడానికి ప్రపంచ విస్తరణపై దృష్టి సారించాయి.

ప్రపంచ స్థాయిలో ఆయుర్వేదానికి ప్రచారం..

పతంజలి ఆయుర్వేదం తన ప్రపంచవ్యాప్తంగా విస్తరణ ద్వారా ప్రాచీన భారతీయ వైద్య విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆసియాకు తన ఉత్పత్తుల ఎగుమతిని పెంచడం ద్వారా, పతంజలి అంతర్జాతీయ మార్కెట్లలో స్వదేశీ ఉత్పత్తులకు డిమాండ్‌ను బలోపేతం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఉపయోగించి కంపెనీ తన ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంచింది. దీనితో పాటు, యోగా ఆయుర్వేద పరిశోధన కేంద్రాలను స్థాపించడం ద్వారా, పతంజలి ఆయుర్వేదాన్ని ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ప్రభావవంతమైన వైద్య వ్యవస్థగా ఏర్పాటు చేస్తోంది.

స్వావలంబన, సమగ్ర ఆరోగ్యంపై దృష్టి..

పతంజలి భవిష్యత్తు ప్రణాళికల్లో స్వావలంబన, సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించింది. పతంజలి ఆయుర్వేదం రైతులు, మూలికా ఉత్పత్తిదారులు, స్థానిక చేతివృత్తులవారికి మద్దతు ఇవ్వడం ద్వారా దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోంది. యోగా, సహజ జీవనశైలి, సమతుల్య పోషకాహారాన్ని ప్రోత్సహించడం ద్వారా, పతంజలి సమగ్ర ఆరోగ్య నమూనాను అభివృద్ధి చేస్తోంది. దీనితో పాటు, ఆయుర్వేద పరిశోధన, శాస్త్రీయ ఆధారాల ద్వారా దాని ఉత్పత్తుల నాణ్యత, ప్రభావం మరింత బలోపేతం అవుతోంది. ఆయుర్వేద ఉత్పత్తులను ఆధునిక శాస్త్రంతో జతచేయడంతో వాటి ప్రభావాన్ని పెంచడానికి పతంజలి తన తదుపరి వ్యాపార అధ్యాయంలో రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కి ప్రాధాన్యత ఇస్తోంది. టెలిమెడిసిన్, డిజిటల్ హెల్త్‌కేర్, బయోటెక్నాలజీ, పర్యావరణ అనుకూల ఉత్పత్తి ప్రక్రియల ద్వారా ఆరోగ్య సంరక్షణను మరింత ప్రభావవంతంగా అందుబాటులోకి తెస్తోంది.

దేశ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా..

పతంజలి దీర్ఘకాలిక దార్శనికత భారతదేశ అభివృద్ధి లక్ష్యాలైన ఆత్మనిర్భర్ భారత్, ఆరోగ్య భద్రత, గ్రామీణ సాధికారత, స్థిరమైన అభివృద్ధితో ముడిపడి ఉంది. సేంద్రీయ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ స్థాయిలో భారతీయ వైద్య వ్యవస్థను స్థాపించే ప్రయత్నాల ద్వారా, భారతదేశాన్ని ఆరోగ్యకరమైన, బలమైన, స్వావలంబన దేశంగా మార్చడంలో పతంజలి కీలక పాత్ర పోషిస్తోంది.

# అమరావతికి రుణాలు ఎన్ని వేల కోట్లో తెలుసా ? నారాయణ కీలక ప్రకటన..!




అమరావతి :ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి కూటమి సర్కార్ వేగంగా అడుగులేస్తోంది. ఇందుకోసం తాజా బడ్జెట్ లో సైతం 6 వేల కోట్లు కేటాయించింది. అయితే సొంత నిధులో, కేంద్రం ఇచ్చే అరకొర నిధులతోనే అమరావతి నిర్మాణం జరిగేలా లేదు. దీంతో భారీ ఎత్తున విదేశీ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణాల్ని సేకరిస్తోంది. ఇలా సేకరిస్తున్న మొత్తం ఎన్ని వేల కోట్లో తాజాగా శాసనమండలిలో మంత్రి నారాయణ వెల్లడించారు.అమరావతికి కేంద్ర సాయంపై శాసన మండలిలో సమాధానం ఇచ్చిన మున్సిపల్ మంత్రి నారాయణ కీలక వివరాలు వెల్లడించారు. అమరావతికి ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ 15000 కోట్లు రుణం ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ రుణంపై కేంద్ర ఆర్థిక మంత్రి కూడా స్పష్టత ఇచ్చారన్నారు. ఈ నిధుల్లో గ్రాంట్ ఎంత, రుణం ఎంత అనేది చర్చించి చెబుతామని అన్నారు. మరోవైపు హడ్కో ద్వారా 11 వేల కోట్లు రుణం తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేఎఫ్ డబ్ల్యూ అనే జర్మన్ బ్యాంక్ మరో 5 వేల కోట్లు రుణం అమరావతికి ఇస్తుందన్నారు.ఇలా మొత్తం 31వేల కోట్లు అమరావతి రాజధానికి వివిధ రూపాల్లో వస్తున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. అలాగే అమరావతికి రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుందని, అమరావతి రైల్వే ప్రాజెక్ట్ కు అవసరమైన భూమిని ఎలా సేకరించాలనే దానిపై చర్చిస్తున్నట్లు తెలిపారు. అమరావతి డిజైన్ చేసినప్పుడే సెల్ఫ్ సస్టైనబుల్ గా డిజైన్ చేశారన్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభించడానికి బడ్జెట్ లో 6000 కోట్లు కేటాయించినట్లు గుర్తుచేశారు. ప్రజలు టాక్స్ ల రూపంలో చెల్లించిన డబ్బులు అమరావతికి వాడకూడదనేది సీఎం చాలా క్లియర్ గా చెప్పారన్నారు.రాజధాని కోసం తీసుకున్న రుణాలను అమరావతి పూర్తయిన తర్వాత అక్కడి భూములతో రీ పేమెంట్ చేస్తామన్నారు. బ్యాంకుల ద్వారా డబ్బులు రావడానికి ఆలస్యం అవుతోందని, ఈ బడ్జెట్లో కేటాయించిన 6000 కోట్లతో పనులు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. రుణాల ద్వారా డబ్బులు వచ్చిన తర్వాత బడ్జెట్ డబ్బులు క్లియర్ చేస్తామన్నారు.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగలేదా ? ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇదే..!



అమరావతి : ఏపీలో మరోసారి వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ అంశం తెరపైకి వచ్చింది. తాజాగా కేంద్రం వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గబోదని ఓ క్లారిటీ ఇచ్చింది. కార్మిక నేత పాడి త్రినాథ్ రాసిన ఓ లేఖకు స్పందిస్తూ కేంద్ర ఉక్కు మంత్విత్వశాఖ వివరణ ఇచ్చింది. ఇందులో ఆర్ఐఎన్ఎల్ ప్రైవేటీకరణ విషయంలో ఎలాంటి మార్పూ లేదని స్పష్టత ఇచ్చేసింది. దీంతో మరోసారి కార్మిక సంఘాలు స్వరం పెంచుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణపై ఫ్యాక్ట్ చెక్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. విశాఖ ఉక్కును కేంద్రం అమ్మేస్తుందనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఇందులో తెలిపింది. స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసే ప్రసక్తి లేదని, ఇప్పటికే కేంద్రమంత్రి దీనిపై స్పష్టత ఇచ్చారని వెల్లడించింది. విశాఖ ఉక్కు పునరుజ్జీనానికి కేంద్రం వేలకోట్ల ప్యాకేజీ ప్రకటించిందని, ఎన్డీఏ ప్రభుత్వం శక్తి వంచన లేకుండా విశాఖ ఉక్కు పరిరక్షణకు కృషి చేస్తోందని తెలిపింది.విశాఖ ఉక్కును కేంద్రం అమ్మేస్తుందనే ప్రచారం పూర్తిగా అవాస్తవం. స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసే ప్రసక్తి లేదని, ఇప్పటికే కేంద్రమంత్రి దీనిపై స్పష్టత ఇచ్చారు. విశాఖ ఉక్కు పునరుజ్జీనా నికి కేంద్రం వేలకోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఎన్డీఏ ప్రభుత్వం శక్తి వంచన లేకుండా విశాఖ ఉక్కుప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు విష ప్రచారం చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయంటూ ఈ ఫ్యాక్ట్ చెక్ లో ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. అయితే కేంద్రం ఆర్ఐఎన్ఎల్ ప్రైవేటీకరణ విషయంలో ఇచ్చిన వివరణను మాత్రం ఎక్కడా ఇందులో ప్రస్తావించలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవమా లేక కేంద్రం ఇచ్చిన వివరణ వాస్తవమా అన్నది తేలడం లేదు. కార్మిక సంఘాలు మాత్రం కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణపై ముందుకెళ్తే మాత్రం మరోసారి ఉద్యమాలు తప్పవని హెచ్చరిస్తున్నాయి.గతంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమాలు తీవ్రంగా సాగుతున్న సమయంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి రంగంలోకి దిగారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సందర్శి ంచారు. అనంతరం విశాఖ స్టీల్ ను ప్రైవేటీకరించబోమని తేల్చిచెప్పారు. ఆ తర్వాత 10 వేల కోట్లకు పైగా నిధుల్ని కూడా కేటాయించారు. దీంతో ఇక ప్రైవేటీకరణ ముందుకు సాగదని అంతా భావించారు. కానీ ఇప్పుడు విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆగదని చెప్పడంతో మరోసారి అనుమానాలు మొదలయ్యాయి.

# తిరుపతి తొక్కిసలాట ఘటనలో మలుపు



అమరావతి : తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో టోకెన్ల జారీ కౌంటర్ల వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఏడాది జనవరి 8వ తేదీన తిరుపతి పద్మావతి పార్క్, విష్ణు నివాసంలల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లల్లో సంభవించన ఈ తొక్కిసలాటలో ఆరుమంద దుర్మరణం పాలయ్యారు. 45 మందికి పైగా గాయపడ్డారు.మృతుల్లో అయిదుమంది మహిళలు ఉన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నానికి చెందిన బీ నాయుడు బాబు, విశాఖపట్నానికి చెందిన రజిని, లావణ్య, శాంతి, బళ్లారికి చెందిన నిర్మల, సేలం ప్రాంతానికి చెందిన మల్లిక.. ఈ తొక్కిసలాట ఘటనలో మృతి చెందినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. వారందరికీ తిరుమల తిరుపతి దేవస్థానం 25 లక్షల రూపాయల నష్ట పరిహారాన్ని అందజేసింది.బాధితులు, మృతుల కుటుంబాల వారిని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రెవెన్యూ- తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మృతుల కుటుంబాలను పరామర్శించారు.ఈ తొక్కిసలాట ఘటనపై సమగ్ర విచారణ చేపట్టడానికి చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ అదే నెల 22వ తేదీన జీవో జారీ చేసింది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ 1952 యాక్ట్ ప్రకారం.. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఎం సత్యనారాయణ మూర్తి సారథ్యంలో దీన్ని అపాయింట్ చేసింది.నేడు- ఈ కమిషన్ తన విచారణను కొనసాగించనుంది. అప్పట్లో టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా పని చేసిన శ్రీధర్ విచారణను ఎదుర్కొననున్నారు. ఈ కమిషన్ ఎదుట విచారణకు హాజరు కానున్నారు. మూడు రోజుల పాటు ఈ విచారణ కొనసాగబోతోంది.ఈ సందర్భంగా సీవీఎస్ఓ శ్రీధర్‌తో పాటు పలువురు టీటీడీ సిబ్బంది, తిరుపతి జిల్లా పోలీసులు విచారణకు హాజరు కానున్నారు. వారి వాంగ్మూలాలను కమిషన్ రికార్డ్ చేయనుంది. విచారణను ఎదుర్కొంటోన్న వారిలో 42 మంది విజిలెన్స్ ఉద్యోగులు, 32 మంది జిల్లా పోలీసులు ఉన్నారు. వారికి ఇదివరకే కమిషన్ నోటీసులను జారీ చేసింది.

# మైనర్‌పై అత్యాచారం కేసు! 40 ఏళ్ల పోరాటం తర్వాత సుప్రీం కోర్టులో న్యాయం



మైనర్‌పై జరిగిన అత్యాచారం కేసు విషయంలో తాజాగా సుప్రీం కోర్టు తుది తీర్పు వెల్లడించింది. నిందితుడికి శిక్ష విధించాలని ఆదేశించింది.రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఓ బాలికపై 1986లో 21 ఏళ్ల వ్యక్తి అత్యాచారం చేశాడు. నవంబర్ 1987లో ట్రయల్ కోర్టు అతన్ని దోషిగా నిర్ధారించి ఏడేళ్ల జైలు

న్యూఢిల్లీ : 40 ఏళ్ల క్రితం ఆమె ఓ చిన్నారి. ఆ సమయంలో ఆమెపై ఓ కామాంధుడు అత్యాచారం చేశాడు. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కేసు కోర్టుకు వెళ్లింది. ఆ కోర్టు ఈ కోర్టు అంటూ ఆ బాలిక తల్లిదండ్రులు నిందితుడికి శిక్షపడాలని, తమ చిన్నారిపై అత్యాచారం చేసిన వాడికి చట్టం తప్పకుండా శిక్షిస్తుందని, తమకు న్యాయం జరుగుతుందని నమ్మి.. ఏకంగా 40 ఏళ్ల పాటు పోరాటం చేశారు. వాళ్లు అనుకున్నట్లు చివరికి న్యాయం గెలిచింది. కానీ, చాలా ఆలస్యంగా గెలిచింది. 1986లో ఓ శిక్ష విధించింది. కానీ, ట్రైయల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితుడు రాజస్థాన్ హైకోర్టును ఆశ్రయించాడు. బాధితురాలు తనపై జరిగిన నేరం గురించి ఏమీ చెప్పలేదు. సంఘటన గురించి అడిగినప్పుడు, బాధితురాలు మౌనంగా ఉన్నారని, మరింత అడిగినప్పుడు, మౌనంగా కన్నీళ్లు పెట్టుకున్నారని, ఇంకేమీ లేదని ట్రయల్ జడ్జి నమోదు చేశారు అని హైకోర్టు బెంచ్ పేర్కొంది. ఈ ఆధారాలతో శిక్ష విధించలేమంటూ రాజస్థాన్ హైకోర్టు నిందితుడిని నిర్దోషిగా విడుదల చేసింది. దీంతో బాధితులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

ఈ కేసును హైకోర్టు వ్యవహరించిన తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది, తీర్పు అంతటా బాధితురాలి పేరును ప్రస్తావించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.బాధితురాలు మైనర్, ఆమె మౌనాన్ని పెద్దల మౌనంతో సమానంగా చూడలేం. తనపై జరిగిన దారుణం నుంచి ఉద్భవించిన మౌనం అయిఉండొచ్చు. మొత్తం ప్రాసిక్యూషన్ భారాన్ని ఆమె చిన్న భుజాలపై మోపడం అన్యాయం" అని న్యాయమూర్తులు అన్నారు. లైంగిక వేధింపులకు గురైన పిల్లలపై ఇచ్చిన తీర్పులను ప్రస్తావిస్తూ, మొదటి అప్పీలేట్ కోర్టు, హైకోర్టు దిగువ కోర్టు ఫలితాలను ధృవీకరించే లేదా భంగం కలిగించే ముందు ఆధారాలను స్వతంత్రంగా అంచనా వేయాలని భావిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. నిందితుడు ఇప్పటికే శిక్ష అనుభవించకపోతే, ట్రయల్ కోర్టు విధించిన శిక్షను అనుభవించడానికి నాలుగు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. "మైనర్ బాలిక, ఆమె కుటుంబం దాదాపు నాలుగు దశాబ్దాల పాటు న్యాయం కోసం వేచి ఉండటం చాలా బాధాకరం" అని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సంజయ్ కరోల్ లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిందితుడిని రాజస్థాన్ హైకోర్టు జూలై 2013లో నిర్దోషిగా విడుదల చేసిన తీర్పును పక్కన పెడుతున్నట్లు తీర్పు చెప్పింది.

# చిక్కుల్లో పవన్ కళ్యాణ్..? చంద్రబాబుపైనే భారం వేసిన జనసేన..!



అమరావతి : ఏపీలో ఓ కీలక అంశంలో అటవీశాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. అయితే ఇందులో ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా పరిస్థితి ఉంది. ఈ వ్యవహారంలో దూకుడుగా వెళ్తే జనం నుంచి ఇబ్బందులు తప్పవు. అలాగే సైలెంట్ గా ఉంటే సుప్రీంకోర్టు ఊరుకోదు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ ఈ వ్యవహారంలో సీఎం చంద్రబాబుపైనే భారం వేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది .పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోకి వచ్చే కొల్లేరు సరస్సు కొన్నేళ్లుగా తీవ్రంగా కబ్జాలకు గురైంది. దీంతో కొల్లేరులోకి వెళ్లాల్సిన జల ప్రవాహాలకు ఆటంకం కలిగి వరదలు వచ్చే పరిస్థితి ఎదురైంది. దీంతో 2006లో అప్పటి సీఎం వైఎస్సార్ సుప్రీంకోర్టు ఆదేశాలతో కొల్లేరు ఆపరేషన్ చేపట్టారు. వేల సంఖ్యలో చేపల చెరువు గట్లను నాటు బాంబులతో పేల్చేశారు. అయితే ఆ తర్వాత ఈ ఆపరేషన్ నెమ్మదించింది. కానీ సుప్రీంకోర్టులో తాజాగా ఓ పిటిషన్ రావడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. 3 నెలల్లో ఆక్రమణలు తొలగిస్తామని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చిన ప్రభుత్వం క్షేత్రస్థాయిలో మాత్రం వేగంగా అడుగులు వేయలేకపోతోంది.ఇలాంటి సమయంలో అటవీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ కూడా చిక్కుల్లో పడ్డారు. కొల్లేరు ఆపరేషన్ పై ముందుకెళ్తే స్థానికుల నుంచి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంది. అలాగని సైలెంట్ గా ఉండిపోతే సుప్రీంకోర్టు ఊరుకునే పరిస్థితి లేదు. దీంతో ఈ భారం మొత్తాన్ని సీఎం చంద్రబాబుపైనే వేస్తూ ఆయన అనుభవంతో నిర్ణయం తీసుకుంటారంటూ జనసేన ఓ ప్రకటన విడుదల చేసింది. ఇందులో అప్పట్లో కొల్లేరు ఆపరేషన్ ను విజయవంతంగా ఓ దశ వరకూ తీసుకెళ్లిన మాజీ సీఎం వైఎస్సార్ పైనా విమర్శలకు దిగింది.కొల్లేరు ప్రాంతంలో నెలకొన్న సమస్యాత్మక పరిస్థితులకు మూల కారణాలు అన్వేషించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆపరేషన్ కొల్లేరు పేరుతో 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం భయానక రీతిలో నాటు బాంబులతో చెరువు గట్లు పేల్చేసిన విధానం నుంచి ఇప్పటివరకూ చోటు చేసుకున్న అన్ని పరిణామాల్ని తెలుసుకోవాలని తెలిపింది. సామాజిక పరిస్థితులు పట్టించుకోకుండా కోర్టులు, ప్రభుత్వాలు అప్పట్లో వ్యవహరించాయని చెప్పుకొచ్చింది.కొల్లేరు సమస్య సంక్లిష్టం కావడంలో వైఎస్సార్ నుంచి వైసీపీ వరకూ చూస్తే ప్రతి దశలో వారి రాజకీయ అవసరాలకు ఆడిన ఆటలే కారణంగా కనిపిస్తాయని జనసేన చెబుతోంది. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం అనే సిద్ధాంతం కలిగిన జనసేన పార్టీ కొల్లేరువాసులతో వివిధ సందర్భాల్లో ఈ సమస్యపై చర్చించినట్లు తెలిపింది.పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఈ అంశంపై సమతుల్యమైన పరిష్కారం దిశగా అధికారులతో, నిపుణులతో, ఆ ప్రాంతవాసులతో చర్చిస్తున్నట్లు తెలిపింది. ఒడిశాలోని చిల్కా సరస్సు విషయంలోనూ ఇటువంటి చిక్కులే ఎదురైతే అక్కడి ప్రభుత్వం అనుసరించిన విధానాలను సైతం అధ్యయనం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారని వెల్లడించింది. అయితే ఎన్నో సంక్లిష్ట సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉందని ఆయన నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కొల్లేరు సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరిస్తుందని తెలిపింది. కొల్లేరుపై ఆధారపడ్డవారి జీవనోపాధులను రక్షిస్తూనే, అక్కడి పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంటుందని వెల్లడించింది.

# Sunita Williams' Space Mission: A Journey of Faith and Exploration



Following a perilous nine-month-long space mission, celebrated astronaut Sunita Williams has returned to Earth, assisted by a SpaceX-conducted rescue operation. Upon her return, she received a warm welcome from prominent Indian political figures, including Narendra Modi and Chandrababu Naidu. Amidst her homecoming celebrations, an intriguing photo has caught the public's eye. This image showcases a wooden Ganesh idol, seemingly suspended in the weightlessness of space, capturing widespread attention on various social media platforms.Sunita Williams, known for her explorations beyond Earth's atmosphere, carries with her not just scientific instruments but also items of personal and spiritual significance. Among these, a Bhagavad-Gita and a Ganesh idol are her constant companions on such missions. This practice highlights her deep spiritual inclinations and the strong connection she feels towards her Indian heritage. The viral photograph of the Ganesh idol in space is a testament to Williams's fusion of her pioneering spirit with her cultural and religious roots.Williams's affinity for her Indian heritage is well-documented, and her practices reflect a blend of professional excellence and personal faith. Her decision to take symbols of her faith into the cosmos speaks volumes about her character. It underlines her pride in her origins and her belief in the guiding presence of her spirituality during her space voyages. This intriguing aspect of Williams's space missions adds a unique dimension to her identity as an astronaut, making her story even more compelling to a global audience.The return of Sunita Williams from her dramatic space mission has not only been a moment of relief but also a cause for celebration. Her safe arrival on Earth, thanks to the expertise of SpaceX, underscores the triumphs of human ingenuity and the spirit of exploration. Furthermore, the viral image of the Ganesh idol floating in space has sparked conversations about the intersection of science and spirituality, showcasing Williams's personal journey as an astronaut deeply rooted in her cultural and spiritual beliefs.In summary, Sunita Williams's latest space expedition has been a narrative of survival, cultural pride, and spiritual symbolism. Her safe return, facilitated by SpaceX, marks the end of a challenging journey that has captured the imagination of many. The photograph of the Ganesh idol in zero gravity not only went viral but also served as a powerful symbol of Williams's enduring connection to her Indian heritage and her faith. Her story is a profound reminder of the diverse backgrounds and beliefs that contribute to the fabric of space exploration, adding depth and personality to scientific endeavors.

# McDonald's Expands in Hyderabad with Global Office and Local Impact



Hyderabad's growth into a global city has attracted the attention of international corporations, with McDonald's being the latest to expand its footprint in the region. This expansion comes as part of a significant agreement with the Telangana state, where McDonald's will establish its Global Office for India. The move is a testament to Hyderabad's burgeoning status on the world stage, making it an attractive location for multinational companies looking to enhance their operations in India.The partnership between Telangana and McDonald's was formalized in a meeting that saw Telangana Chief Minister Revanth Reddy and McDonald's CEO Chris Kempczinski come together. This strategic discussion culminated in the signing of a deal that positions Telangana as a crucial center for McDonald's operations in the country. This development is set to bring a host of benefits to the local economy, including job creation and support for the agricultural sector.

McDonald's to Catalyze Local Employment and Agriculture

McDonald's plans to kickstart its operations in Hyderabad with an initial workforce of 2000 employees. The multinational corporation aims to leverage Telangana's skilling programs to prepare its workforce, ensuring they are well-equipped to meet the company's needs. Additionally, McDonald's intends to extend its restaurant chain within the region and support local farmers by sourcing farm products locally. This initiative is expected to provide a significant boost to local employment and agriculture, demonstrating the company's commitment to contributing positively to the communities where it operates.With 26 outlets already established in Hyderabad, McDonald's has shown a keen interest in the city since opening its first restaurant at IMAX in the mid-2000s. The decision to further expand its restaurant presence in India, starting with Hyderabad, aligns with the company's strategic goals for growth. This expansion reflects McDonald's recognition of Hyderabad's potential as a key market in its Indian operations.In conclusion, the partnership between the state of Telangana and McDonald's marks a major milestone in Hyderabad's development as a hub for international business. The establishment of McDonald's Global Office for India in Hyderabad not only highlights the city's growing importance on the global stage but also promises significant economic benefits for the local community. Through job creation, support for local agriculture, and the expansion of its restaurant chain, McDonald's is set to play a pivotal role in Hyderabad's continued growth and prosperity.

# Trump Real Estate's First Project in India

Donald Trump, known for his second term as the President of the United States, is not only a political figure but also a prominent business magnate, with real estate being a significant part of his business empire. The Trump Real Estate company is reportedly making its debut in India, with Pune, Maharashtra, chosen as the location for its inaugural project. Pune, a city that ranks alongside Noida, Bangalore, and Hyderabad in terms of IT industry prominence, is now set to host two modern office towers on North Main Road, marking Trump Real Estate's first venture in the country. This project is a joint effort between Trump Real Estate, Tribeca Developers, and Kundan Spaces.For decades, the Trump company has aimed to establish a strong presence in the Indian market, where the Trump brand is already well-regarded. Tribeca Developers, the local partner for this venture, brings to the table their experience in creating high-end residential spaces across four Indian cities. The project, named the Trump World Center, will unfold over 4.3 acres, featuring a design that aligns with the local real estate market's value. Spanning 27 floors and covering a total area of 1.6 million square feet, the Trump World Center is envisioned as a hub for business and office spaces. With an estimated investment of Rs 1700 crores and expected sales of Rs 2500 crores, the developers anticipate a profitable venture even before breaking ground, projecting a completion timeline of about four years




**Trump Administration Mandates**

**Purge of Old H-1B Visa Records Starting March 20**

Starting from March 20, as per the new mandate by the Trump administration, the Foreign Labor Access Gateway system will begin purging records and applications that are over five years old. This move is set to significantly alter the H-1B visa program, impacting how visa applications are processed. The directive specifies that, for instance, an application with a final decision dated March 22, 2020, will see its records expunged on the same date in 2025. This decision will affect not just H-1B visas but all temporary labor condition applications and permanent labor certificate applications as well.Entities have been warned to save any visa records for their employees that surpass the five-year mark by March 19 to avoid loss of information. This cleansing of old records is part of an initiative to make the visa service more transparent for applicants. The US Immigration Department is on the brink of launching a revamped application process for visa issuance, aiming at streamlining procedures and ensuring fairness in the selection process.US President Donald Trump's administration has been firm on tightening immigration policies since he took office. Part of these efforts includes the revamping of the H-1B visa issuance system. The upcoming changes are anticipated to provide a more equal footing for all applicants by treating multiple applications from a single beneficiary as one. This new regulation was introduced to prevent organizations from exploiting the lottery system by submitting multiple registrations for one individual.The US Citizenship and Immigration Services (USCIS) has introduced a 'centralized selection process' to combat the issue of multiple registrations, ensuring that all applicants have an equal opportunity, irrespective of the number of times they are registered. This measure aims to curb the advantage some organizations might seek through the submission of numerous applications for the same beneficiary.In conclusion, the Trump administration's forthcoming adjustments to the H-1B visa program, including the deletion of records older than five years and the implementation of a centralized selection process, are part of broader efforts to reform immigration policies. These changes are designed to enhance transparency and fairness in the visa issuance process, addressing issues of redundancy and potential misuse within the system.

# Hardik Pandya's Remarkable Comeback: From Criticism to Hero Status



Exactly 12 months back, during the previous season of the Indian Premier League (IPL), Hardik Pandya was under fire for being named the captain of Mumbai Indians, much to the dismay of fans who preferred Rohit Sharma for the leadership role. Despite facing mockery and criticism from the stands and on social media, Pandya's resilience never wavered. He answered his detractors with standout performances that underscored his significance to the Indian cricket team. At a press conference, representing Mumbai Indians, Pandya displayed remarkable composure, illustrating the maturity he brings both on and off the field.Mohammad Kaif, a former Indian cricketer, has suggested that Hardik Pandya's dramatic turnaround from being scorned to achieving hero status within a year is worthy of a biopic or documentary. Kaif highlighted Pandya's mental fortitude, noting, "Despite the pain, he kept it to himself. Regardless of what people thought, he moved on. He came back with a bang. His journey has been terrible for some time. He was ridiculed by the spectators. They wrote whatever they wanted about him on social media. He was humiliated, but still moved forward as a player. The player never forgot it. It was ok to be left out, but not to be humiliated. It was a big mental struggle for him." Pandya's pivotal role in India's triumphs, including his performance in the T20 World Cup and the Champions Trophy, was underscored by Kaif, who praised Pandya's resilience and crucial contributions to the team.Kaif also issued a warning to teams facing Pandya in the IPL 2025 season, stating, "Opponents should be careful with Hardik Pandya in IPL 2025 season. He is sure to make Mumbai Indians in the top 4. Fans should support Pandya again. Rohit should stand by him. Pandya has come out of his bad phase. He played a key role in India winning two cups. It is truly commendable how he fought back against adversity." This endorsement serves as a testament to Pandya's remarkable comeback and his crucial role in the successes of both Mumbai Indians and the Indian national team.To conclude, Hardik Pandya's story, from facing ridicule to becoming a celebrated hero within a year, highlights not just his skills on the cricket field but also his mental strength and resilience. His journey, marked by significant challenges and triumphs, emphasizes the importance of perseverance and belief in one's abilities. As Pandya prepares for the IPL 2025 season, his story continues to inspire fans and fellow cricketers alike, reminding everyone of the power of determination and hard work in overcoming adversity.

# Telangana's Mobile and Vehicle Growth Signals Need for Infrastructure Boost



In Telangana, the proliferation of mobile phones has reached a remarkable milestone, surpassing the state's human population. With a staggering 4.42 crore mobile devices in circulation, this figure eclipses the number of residents, highlighting an era where digital connectivity is more integral than ever. This phenomenon is not just a reflection of the technology-savvy populace but also signifies the indispensable role of mobile phones in facilitating daily activities and communication. The state's budget further reveals the presence of 15.2 lakh landline phones, underscoring the widespread adoption and reliance on telecommunication services.Telangana's status as a technological hub is further underscored by its substantial vehicle registration numbers. The state boasts 1.71 crore registered vehicles, with an overwhelming 73.52% being two-wheelers. This indicates a predominant preference for motorcycles and scooters among the populace for personal transportation. The diverse array of vehicles, including cars, autos, buses, and trucks, mirrors the complexity of the state's transport system, which continues to expand in response to growing urbanization and population growth.The ever-increasing reliance on mobile phones for a multitude of tasks, from phone calls and messaging to financial transactions and job-related activities, has significantly transformed how we live and work. This shift towards mobile connectivity is a testament to the smartphone revolution's impact, making the world more accessible and streamlined. Mobile devices have become crucial in various sectors such as digital payments, online education, and information dissemination, underscoring the necessity of ensuring universal access to mobile networks for continued societal progress.This surge in mobile phone usage, coupled with the high vehicle registration figures, presents a unique set of challenges and opportunities for Telangana. The data, as detailed in the state budget, serves as a vital indicator of the telecommunications and transportation sectors' current state. It emphasizes the importance of enhancing digital infrastructure and optimizing traffic management systems to accommodate the growing demands of the populace. Addressing these needs is crucial for not only improving the quality of services provided to residents but also for supporting the state's overall development trajectory.Given the fact that some individuals may possess multiple SIM cards or use both feature phones and smartphones, the ratio of mobile devices to people points to a deeply connected society that values communication and technological advancement. This scenario necessitates focused governmental policies aimed at bolstering digital and transport infrastructure to meet the escalating requirements of its citizens. Through strategic planning and investment, Telangana can ensure that its technological and transportation systems are well-equipped to support its development goals in the digital age.

# UP Shocker: Parents Seek Death Penalty for Daughter in Gruesome Murder Case



A tragic event in Brahmpuri, near Meerut, Uttar Pradesh, has shocked the entire country. Saurabh Rajput, a 29-year-old former Merchant Navy officer who later worked in a bakery in London, was brutally murdered by his wife, Muskaan Rastogi, 27, and her lover, Sahil Shukla, 25, on March 4. Saurabh had returned to India on February 24 to celebrate his wife's birthday. After drugging his dinner, Muskaan and Sahil killed him in their own home. They then dismembered his body in the bathroom using a knife and blade, hiding the remains in a plastic drum filled with cement.Saurabh and Muskaan got married in 2016, even though Saurabh's wealthy parents opposed the marriage and disowned him. Muskaan and Sahil had been friends since school and rekindled their relationship through a WhatsApp group. After the murder, they fled to Shimla, where they got married in a temple. Two weeks later, they returned to Uttar Pradesh and were arrested.In the aftermath, both the victim's and the killer's families are united in demanding severe punishment for Muskaan and Sahil. Muskaan's parents have disowned her, with her mother saying Muskaan no longer deserves to live for what she did to Saurabh, who was a kind and loving person. Muskaan's father also called for her execution, suggesting it should be shown on live TV as a warning to others.Saurabh's mother, Renu Devi, has accused Muskaan's parents of knowing about the crime. She shared how their six-year-old granddaughter might have witnessed the murder, saying, "Papa was kept in a drum." This has led to a call for the entire family involved and Sahil to receive the death penalty, showing how deeply this tragedy has affected both families.This brutal murder has caused deep pain for both families and sparked a national conversation about the consequences of such terrible acts. The strong demand for capital punishment reflects the seriousness of the crime and the lasting impact on everyone involved.










# బ్యాటర్‌గానే సంజూ.. కొత్త కెప్టెన్‌ను ప్రకటించిన రాజస్థాన్!



ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు రాజస్థాన్ రాయల్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చింది. తమ నూతన కెప్టెన్‌గా రియాన్ పరాగ్‌ను ఎంపిక చేసింది. అయితే అతను ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు మాత్రమే కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని తెలిపింది.ఐపీఎల్ 2025 సీజన్‌లోని తొలి 3 మ్యాచ్‌లకు రెగ్యులర్ కెప్టెన్ సంజూ శాంసన్ దూరమవడంతో పింక్ టీమ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఉప్పల్ వేదికగా మార్చి 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్‌తో రాజస్థాన్ రాయల్స్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది. ఈ మ్యాచ్‌తో పాటు మరో రెండు మ్యాచ్‌లకు రియాన్ పరాగ్ సారథ్యం వహించనున్నాడు.సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ గాయపడిన విషయం తెలిసిందే. ఆఖరి టీ20లో సంజూ శాంసన్ వేలికి బలమైన గాయమైంది. ఆ గాయానికి శస్త్ర చికిత్స చేసుకున్న సంజూ శాంసన్.. ఎన్‌సీఏలో రిహాబిలిటేషన్ తీసుకున్నాడు.ఐపీఎల్ ప్రమోషన్స్‌లో కూడా వేలికి కట్టుతోనే కనిపించాడు. గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో అతను ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశం ఉంది. తొలి మూడు మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండడని రాజస్థాన్ రాయల్స్ భావిస్తోంది. ఒకవేళ అందుబాటులో ఉన్న సంజూ శాంసన్ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగనున్నాడు. సంజూ శాంసన్ పూర్తిగా కోలుకునే వరకు రియాన్ పరాగ్ జట్టును నడిపించే అవకాశాలు ఉన్నాయి.సంజూ శాంసన్ తర్వాత ఆ స్థాయి సీనియర్ ఆటగాళ్లు లేకపోవడంతో రియాన్ పరాగ్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతేడాది వరకు జట్టులో ఉన్న జోస్ బట్లర్ ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు టీమ్‌ను వీడాడు. హెట్‌మైర్, యశస్వి జైస్వాల్ ఉన్నప్పటికీ.. కెప్టెన్సీ వారి ఆటపై ప్రభావం చూపుతుందనే కారణంతో రియాన్ పరాగ్‌కు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. దేశవాళీ క్రికెట్‌లో తమ జట్టును రియాన్ పరాగే నడుపుతున్నాడు. దాంతోనే అతనివైపు రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ మొగ్గు చూపినట్లు అర్థమవుతోంది. గత సీజన్‌లో రియాన్ పరాగ్ మెరుగైన ప్రదర్శన చేశాడు.ఐపీఎల్ 2025లో తొలి మూడు మ్యాచ్‌లను రాజస్థాన్ రాయల్స్.. మార్చి 23న సన్‌రైజర్స్‌తో, మార్చి 26న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో, మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది.

# ఆ ముంబై ఆటగాడిని ఘోరంగా అవమానించారు: కైఫ్

ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బయోపిక్ తీయాలని టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. అందుకు అతను పూర్తి అర్హుడని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యాను ఘోరంగా అవమానించడంతో పాటు సొంత అభిమానులే టార్చర్ చేశారని గుర్తు చేశాడు. అయినా హార్దిక్ పాండ్యా అద్భుతంగా పుంజుకొని టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించాడని, యువ ఆటగాళ్లకు స్ఫూర్తిగా నిలిచాడని కైఫ్ కొనియాడాడు.ఐపీఎల్ 2024 సీజన్‌లో రోహిత్ శర్మను కాదని ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు అప్పగించిన విషయం తెలిసిందే. అయితే ఈ నిర్ణయాన్ని సొంత అభిమానులే తప్పుబట్టారు. మ్యాచ్‌ల సందర్భంగా హార్దిక్ పాండ్యాను ఘోరంగా అవమానించారు. అతనిపై సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరమైన రీతిలో ట్రోలింగ్‌కు పాల్పడ్డారు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ కూడా దారుణంగా విఫలమై.. పాయింట్స్ టేబుల్‌లో ఆఖరి స్థానంలో నిలిచింది. అయినా హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ అండగా నిలిచింది. అతన్నే సారథిగా కొనసాగించింది.తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హార్దిక్ పాండ్యాపై కైఫ్ ప్రశంసల జల్లు కురిపించాడు. హార్దిక్ పాండ్యా పునరాగమనం అద్భుతమని, అతని బయోపిక్ తీస్తే కుర్రాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డాడు.'హార్దిక్ పాండ్యా కమ్ బ్యాక్ స్టోరీ అద్భుతం. అతను బాధను తనలోనే ఉంచుకొని ముందుకు సాగాడు. అదో బాధకరమైన ప్రయాణం. సొంత అభిమానులే అతన్ని గేలి చేశారు. సోషల్ మీడియా వేదికగా ట్రోల్ చేశారు.ఒక ఆటగాడు అవమానాల మధ్య ముందుకు సాగడం అంత ఆషామాషి వ్యవహారం కాదు. చాలా బాధగా ఉంటుంది. అవమానాలను ఆటగాడు ఎప్పటికీ మరిచిపోలేడు. ఆటగాళ్లను జట్టులో నుంచి తప్పించండి. కానీ హేళన చేయడం ఏ మాత్రం సరికాదు. అది ఆటగాడిని మెంటల్ టార్చర్‌కు గురి చేస్తోంది. హార్దిక్ పాండ్యా ఈ టార్చర్‌ను అనుభవించాడు. వాటిని అధిగమించి టీ20 ప్రపంచకప్ ఆడాడు. ఫైనల్లో హెన్రీచ్ క్లాసెన్‌ను ఔట్ చేసి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ బ్యాట్, బాల్‌తో రాణించాడు.ఓ సింహంలా పోరాడాడు. అతని బయోపిక్ తీస్తే మాత్రం.. గత 6-7 నెలలుగా అతని జీవితంలో జరిగింది, వాటిని హార్దిక్ పాండ్యా ఎదుర్కొన్న తీరు.. కుర్రాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఇన్ని అవమానాలు భరిస్తూ.. ప్రశాంతంగా ఉంటూ.. బలాలను మాత్రమే నమ్ముకొని హార్దిక్ పునరాగమనం చేయడం అమోఘం.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలో ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ చేరుతుందని కైఫ్ అంచనా వేసాడు. 'హార్దిక్ సారథ్యంలో ముంబై ఇండియన్స్ కచ్చితంగా ఐపీఎల్ 2025 ప్లే ఆఫ్స్ చేరుతోంది. ఈసారి ముంబై అభిమానులు హార్దిక్‌కు అండగా ఉంటారు. రోహిత్ శర్మ కూడా మద్దతుగా నిలుస్తాడు. అత్యంత విషమ దశలోనూ హార్దిక్ పాండ్యా రెండు టైటిళ్లు అందుకున్నాడు. ఇది అంత ఈజీ కాదు. కానీ హార్దిక్ అద్భుతంగా పోరాడాడు. అతనికి హ్యాట్సాఫ్'అని కైఫ్ చెప్పుకొచ్చాడు. నిషేధం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ జట్టును నడిపించనున్నాడు.

# వైష్ణవి చైతన్యతో సిద్ధు.. ఓ ముద్దు కోసం ఇలా..

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'జాక్' ప్రేక్షకుల్లో భారీ అంచనాలు క్రియేట్ చేస్తోంది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'కొంచెం క్రాక్' అనే క్యాచీ ట్యాగ్ లైన్‌తో మరింత ఆసక్తి పెంచుతున్నారు. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కానున్న ఈ సినిమా ప్రమోషన్స్ వేగంగా జరుగుతున్నాయి.ఈ క్రమంలో తాజాగా 'జాక్' నుంచి 'కిస్ సాంగ్' విడుదలైంది. ఇక హైదరాబాద్ లోనే ఈ లిరికల్ సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. విడుదలైన క్షణాల్లోనే ఈ సాంగ్ ట్రెండింగ్‌లోకి ఎక్కింది. ఇప్పటికే టీజర్‌కు సూపర్ రెస్పాన్స్ రావడంతో, ఇప్పుడు 'కిస్ సాంగ్' సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేసింది. పాటకు సంబంధించిన పోస్టర్ కూడా ఆకట్టుకుంటోంది.సాంగ్ విషయానికి వస్తే, 'జాక్' తన ప్రేయసితో ఓ ముద్దు కోసం ప్రైవసీగా ఉండే చోటు వెతుకుతున్నట్లు కనిపిస్తోంది. ఆ వేదికగా ఓ సినిమా థియేటర్‌ను ఎంచుకున్నట్లు అర్థమవుతోంది. అల్లరి టచ్‌తో కూడిన ఈ రొమాంటిక్ మెలోడీ పాట యువతను బాగా ఆకట్టుకునేలా ఉంది. సిద్ధు-వైష్ణవి కెమిస్ట్రీ హైలైట్‌గా నిలిచింది. సురేష్ బొబ్బిలి సంగీతం అందించగా, సనారే లిరిక్స్ అందించారు. జావేద్ అలీ, ఆమల చెబోలు గాత్రం ఈ పాటకు ప్రత్యేకమైన అందం తెచ్చిపెట్టింది.పాట విజువల్స్ పరంగా స్టైలిష్‌గా, కలర్ ఫుల్‌గా కనిపిస్తోంది. రాజు సుందరం కొరియోగ్రఫీని సమకూర్చిన ఈ పాటలో సిద్ధు యాక్టింగ్ సహజంగా ఉంది. వైష్ణవి చైతన్య లుక్స్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. థియేటర్ బ్యాక్‌డ్రాప్‌లో క్యాప్చర్ చేసిన లొకేషన్స్ కూడా మంచి ఫీల్‌ను అందించాయి. మొత్తానికి, 'కిస్ సాంగ్' లవ్ అండ్ ఫన్ టచ్‌తో సినిమాపై క్యూరియాసిటీ పెంచింది. ఏప్రిల్ 10న రాబోతున్న 'జాక్' సినిమా ఎలా ఉంటుందో చూడాలి.ఇక జాక్ సినిమా కేవలం రొమాంటిక్ లవ్ స్టోరీ గానే కాకుండా ఒక హై వోల్టేజ్ యాక్షన్ టచ్ కూడా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. బొమ్మరిల్లు భాస్కర్ కంప్లీట్ గా తన స్టైల్ కు భిన్నంగా తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతుంది. సినిమాకు సంబంధించిన అన్ని పనులు ముగిశాయి. ఇక రిలీజ్ డేట్ విషయంలో మార్పులు చేసే ఆ అవకాశం ఉన్నట్లు ఆమధ్య టాక్ వచ్చింది. కానీ అందులో నిజం లేదు. ప్రస్తుతం మేకర్స్ పక్కా ప్రణాళికతో అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు ఈ సినిమాను తీసుకు వస్తున్నారు.




# క్యూట్ కీర్తి భలే ఉన్నావే!



కేరళలో పుట్టినప్పటికీ తమిళనాడులో ఎక్కువ సినిమాలు చేయడంతో కీర్తి సురేష్‌కి తమిళ్ ముద్దుగుమ్మ అనే పేరు పడింది. ఇండస్ట్రీలో తన వారు ఉండటంతో ఆఫర్లు ఈజీగానే వచ్చినా సక్సెస్‌లు మాత్రం అంత ఈజీగా రాలేదు. కెరీర్ ఆరంభం నుంచి నటిగా తనను తాను నిరూపించుకుంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం కావడంతో పాటు నటిగా ప్రతిభ కనబర్చడంతో ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. సాధారణంగా కమర్షియల్ హీరోయిన్స్ అంటే స్కిన్ షో చేసి, రొమాంటిక్ సీన్స్ చేయాల్సి ఉంటుంది. కానీ కీర్తి సురేష్ మాత్రం స్కిన్ షో కి కెరీర్ ఆరంభం నుంచి దూరంగా ఉంటూ వచ్చింది. ఇప్పటికీ చాలా పద్దతిగా స్కిన్ షో చేయకుండానే సినిమాలు చేస్తూ వస్తుంది.స్కిన్ షో చేయకుండా హీరోయిన్‌గా ఇన్నాళ్లు కొనసాగడం అనేది చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. కానీ కీర్తి సురేష్ మాత్రం మహానటి తో పాటు పలు సినిమాల్లో తన నటనతో మెప్పించి స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్ ఇతర భాషల్లోనూ సినిమాలు చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ఈమధ్య కాలంలో హిందీ సినిమాల్లోనూ నటించడం ద్వారా బాలీవుడ్‌లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన కీర్తి సురేష్ మరిన్ని సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తుంది. మొదటి సినిమా నిరాశ పరచినా వెంటనే ఒక హిందీ వెబ్ సిరీస్‌లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది.సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో ఫోటోలు షేర్ చేసి సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటారు. కానీ కీర్తి సురేష్ మాత్రం స్కిన్ షో చేయకుండానే ఫోటోలను షేర్ చేస్తూ వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా కీర్తి సురేష్ మరోసారి క్యూట్ ఫోటోలు షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. సింపుల్ డ్రెస్‌లో లూజ్ హెయిర్‌తో క్యూట్ స్టైల్‌తో పిచ్చెక్కించే విధంగా కీర్తి సురేష్ లుక్ ఉంది. ఈ స్థాయిలో అందంగా ఉన్న కీర్తి సురేష్ ఇంత త్వరగా పెళ్లి చేసుకోవడం బాధగా ఉంది అంటూ కొందరు సరదాగా సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు అన్ని భాషల్లోనూ బిజీ బిజీగా సినిమాలు చేసే విధంగా ఆఫర్లు దక్కించుకునేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.తెలుగులో కీర్తి సురేష్ చివరగా కల్కి 2898 ఏడీ సినిమాలో వినిపించింది. అందులోని ఒక రోబోకి కీర్తి సురేష్ వాయిస్ ఓవర్ ఇచ్చింది. అంతకు ముందు తెలుగులో భోళా శంకర్ సినిమాలో నటించింది. ఆ సినిమాలో హీరోయిన్‌గా కాకుండా కీలక పాత్రలో నటించింది. టాలీవుడ్‌లో నానికి జోడీగా దసరా సినిమాలో హీరోయిన్‌గా నటించడం జరిగింది. తెలుగులో మరిన్ని సినిమాలను ఈమె చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ ప్రస్తుతం ఈమె దృష్టి మొత్తం హిందీ సినిమాలపై ఉన్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత కూడా వరుసగా సినిమాలు, సిరీస్‌ల్లో నటిస్తూ బిజీగా ఉంది. రెండు తమిళ్ సినిమాలను సైతం ఈమె నటిస్తోంది. అతి త్వరలోనే ఈమె నటిస్తున్న అక్క వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది.

# రష్మికను అందుకోవడం మిగిలిన వారికి కష్టమే

కిరిక్ పార్టీ సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టిన రష్మిక అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. టాలీవుడ్ లోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన రష్మిక నేషనల్ క్రష్ గా మారి దేశమంతా తన గురించి మాట్లాడుకునేలా చేసింది. తన అందం, నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న రష్మిక అశేషమైన క్రేజ్ ను సొంతం చేసుకుంది.నేషనల్ వైడ్ లో ప్రస్తుతం రష్మికకు ఉన్న క్రేజ్ మరే హీరోయిన్ కు లేదు. అమ్మడు ఈ మధ్య పట్టిందల్లా బంగారమే అవుతుంది. తాను నటించిన ప్రతీ సినిమా ఎంతో క్రేజ్ తెచ్చుకోవడంతో పాటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్నాయి. అందుకే ఇప్పుడు రష్మిక అందరికీ లక్కీ హీరోయిన్ గా మారిపోయింది. ప్రస్తుతం రష్మిక ఇండియన్ సినిమా క్వీన్ గా ఓ వెలుగు వెలుగుతోంది.రష్మిక ఏ ముహూర్తాన పుష్ప సినిమా చేసిందో కానీ ఆ సినిమా తర్వాత నుంచి తన కెరీర్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. పుష్ప నేషనల్ వైడ్ సక్సెస్ అయింది. ఆ తర్వాత బాలీవుడ్ లో చేసిన యానిమల్ మూవీ కూడా బాక్సాఫీస్ వద్ద వండర్స్ సృష్టించింది. ఇక పుష్ప2 గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దూసుకెళ్తున్న రష్మిక రీసెంట్ గా బాలీవుడ్ లో చేసిన ఛావా సినిమా కూడా భారీ బ్లాక్ బస్టర్ గా నిలిచిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలోనే రష్మిక నుంచి తర్వాత రాబోయే సినిమాలపై బజ్ అమాంతం పెరిగిపోయింది. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దూసుకెళ్తున్న రష్మిక నుంచి త్వరలోనే సికిందర్ మూవీ వస్తోంది. సల్మాన్ ఖాన్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు రష్మిక సెంటిమెంట్ కలిసొస్తుందని సల్మాన్ ఫ్యాన్స్ భావిస్తున్నారు.సికిందర్ తో పాటూ రష్మిక చేతిలో పలు ప్రాజెక్టులున్నాయి. వాటిలో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున కీలక పాత్రల్లో తెరకెక్కుతున్న కుబేర ఒకటి. అది కాకుండా రష్మిక ప్రధాన పాత్రలో నటించిన గర్ల్‌ఫ్రెండ్ మూవీ రిలీజ్ కు రెడీ అవుతోంది. దాంతో పాటూ రెయిన్ బో అనే సినిమాలో కూడా రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రష్మిక ఫేమ్, కెరీర్, క్రేజ్ ను చూసి మిగతా హీరోయిన్లు అసూయ పడే స్థాయిలో ఇప్పుడామె ఉంది. చూస్తుంటే ఇప్పట్లో రష్మిక స్థాయిని అందుకోవడం మిగిలిన వారికి కష్టమే అనిపిస్తోంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM